# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దినపత్రిక

సంపుటి : 03  సంచిక : 118  గురువారం 05-02-2026  పేజీలు : 4  వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను
రాజకీయ వేధింపులు నశించాలి:
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349


## 12వ వార్డులో గుండపనేని పద్మ నాగేశ్వరరావు విస్తృత ప్రచారం.





- హస్తం గుర్తుకె ఓటు వేసి నన్ను గెలిపించండి.
- ఓటు బాధ్యత మీది, అభివృద్ధి బాధ్యత నాది.
- అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 04 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు ప్రచారంలో దూసుకెళుతున్నారు. ప్రచారంలో భాగంగా వినూత్న రీతిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరికి బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. ఓటు వేయండి-గెలిపించండి,

ఓటు మీది- అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తూ ప్రచారంలో దూసుకు వెళుతున్నారు. ఎమ్మెల్యే పద్మావతి, ఉత్తమ్ ల సహకారంతో కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. అభివృద్ధిని ఆదరించి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని అని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. స్థానిక నాయకులు, కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి వీరారెడ్డి, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, చందా నిర్మల, తాడేపల్లి గోవిందరావు, వడ్డెం పూడి కృష్ణ, ఆవుల వెంకటేశ్వరరావు, ఆవుల బాబు, మొక్కపాటి సైదులు, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం.





- 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ఆశీర్వదించండి.
- కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన.
- అభ్యర్థి గట్ల కోటేశ్వరరావు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 04 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడిగా కృషి చేస్తానని నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గట్ల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం కోదాడలో విజయ గణపతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వార్డులోని అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నాయకత్వంలో వార్డులో ఉన్న విద్యుత్తు పెద్ద లైన్ ను ఆనాటి విద్యుత్ శాఖ మంత్రి మాజీ మంత్రి గుంటగండ్ల జగదీశ్వర్ రెడ్డి సహాయ సహకారాలతో తొలగించినమని అలాగే డ్రైనేజీ వ్యవస్థ, అనేక సమస్యలు పరిష్కరించామని తెలిపారు. వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మున్సిపల్ అధికారుల పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 24 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జ్ పైడిమర్రి సత్తిబాబు, గట్ల శ్రీనివాసరావు, గట్ల నరసింహారావు, సింగ్ వెంకన్న, గట్ల దేవిక, గట్ల అనురాధ, ఎద్దు రాణి, సింగ్, అరుణ, మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్డ్ లో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుల్తాని సుజాత రాంబాబు.







- హస్తం గుర్తుకె ఓటు వేసి నన్ను గెలిపించండి.
- ఓటు బాధ్యత మీది, అభివృద్ధి బాధ్యత నాది.
- అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 04 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుండపనేని పద్మ నాగేశ్వరరావు ప్రచారంలో దూసుకెళుతున్నారు. ప్రచారంలో భాగంగా వినూత్న రీతిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరికి బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. ఓటు వేయండి-గెలిపించండి,

ఓటు మీది- అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తూ ప్రచారంలో దూసుకు వెళుతున్నారు. ఎమ్మెల్యే పద్మావతి, ఉత్తమ్ ల సహకారంతో కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. అభివృద్ధిని ఆదరించి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని అని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. స్థానిక నాయకులు, కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి వీరారెడ్డి, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, చందా నిర్మల, తాడేపల్లి గోవిందరావు, వడ్డెం పూడి కృష్ణ, ఆవుల వెంకటేశ్వరరావు, ఆవుల బాబు, మొక్కపాటి సైదులు, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి ఫలాలు అందించడం మా బాధ్యత.. ఓట్లు వేయడం మీ బాధ్యత...





మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ ఫిబ్రవరి 04

నేరేడుచర్ల మున్సిపల్ పీఠం జనరల్ స్థానం కేటాయించడంతో నేరేడుచర్ల లోనీ 15 వార్డులలో కేవలం మూడు స్థానాలు మాత్రమే జనరల్ కావడంతో గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ చైర్మన్ రేస్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ఎన్నికల బరిలో నిలుస్తుండగా ఇప్పటికే ఇంటింటి ప్రచారం తో పాటు వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలిసి ఓటును అభ్యర్థిస్తూ ప్రచార పర్వంలో ముందున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఇప్పటికే పలుకోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి ప్రదాతగా పేరుపొందిన ఉత్తం సారథ్యంలో చైర్మన్ పీఠం నేరేడుచర్లలో కైవసం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా 15వ వార్డు కౌన్సిలర్ గా కొనతం చిన్న వెంకటరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి సేవకుడిగా పని చేస్తాడని, వ్యక్తిగతంగా, పార్టీ పరంగా మంచి సంబంధాలు కలిగి ఉన్న నేపథ్యంలో గెలిచేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చైర్మన్ గా అవకాశం ఇస్తే 15వ వార్డు ఆదర్శవార్డుగా సమస్యలు పరిపూర్ణంగా పరిష్కారం అవుతాయి అన్న ఆలోచనలో ఓటర్లు ఉన్నారు.

## 14వ వార్డ్ లో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుల కోటేశ్వరరావు.





- వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.
- హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.
- 14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుల కోటేశ్వరరావు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ. ఫిబ్రవరి 04 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ 14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుల కోటేశ్వరరావు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డులో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ నన్ను ఆశీర్వదించండి వార్డు అభివృద్ధికి సహకరించండి అని అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయత గా పలకరిస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మన కోదాడ మున్సిపాలిటీ ని మరియు అందులో గల ప్రతి వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించుటకు మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతరం మన నియోజకవర్గ అభివృద్ధి ని రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కొన్ని వేల కోట్ల నిధులను సమకూర్చి, సమకూరుస్తూ మన నియోజకవర్గంలో కోదాడ మున్సిపాలిటీ మన రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నిత్యం అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్న మన ప్రియతమ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో ఈ వార్డుని అభివృద్ధి పథంలో నడిపించడానికి మా వంతు కర్తవ్యంగా, మా బాధ్యతగా కృషి చేస్తామని, ఈ వార్డులో గల ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను. మరియు నా గెలుపునకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలుపెరగని పోరాటం చేస్తున్నందుకు ఒకరికి ప్రత్యేకమైన అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుల కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళ సోదరి సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకునేవారికి బిగ్ అలర్ట్..



కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారికి తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో కొత్త కనెక్షన్ల విషయంలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ కొత్త మార్గదర్శకాలు గురువారం నుంచి అమలు కానున్నాయి. గతంలో కొత్త కనెక్షన్లకు దూరాన్ని బట్టి.. కొంత ఫీజు వసూలు చేస్తుండగా.. ఇక నుంచి ఫిక్స్డ్ ఛార్జీలను వసూలు చేయనున్నారు. తెలంగాణలో గురువారం (ఫిబ్రవరి 5వ తేదీ) నుంచి విద్యుత్ కొత్త కనెక్షన్ల మంజూరులో భారీగా మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. గతంలో కరెంటు స్తంభాలు, లైన్ల కోసం.. విద్యుత్ వినియోగదారుల నుంచి దూరం ఆధారంగా కొంత ఫీజును వసూలు చేసేవారు. అయితే ఇక నుంచి దూరాన్ని బట్టి కాకుండా.. ఫిక్స్డ్ ఛార్జీలను తీసుకోనున్నారు. మరోవైపు.. గృహ విద్యుత్ కనెక్షన్‌లకు 1 కిలో వాట్ వరకు రూ.500 తీసుకోనున్నారు. ఇక 1 నుంచి 5 ఖఔ వరకు రూ.500తో పాటు.. ఒక్కో కిలో వాట్‌కి రూ.600 చొప్పున ఫీజును వసూలు చేయనున్నారు. అంటే 5 ఎ్ష వరకు ఉంటే గరిష్ఠంగా రూ.3,500 వరకు ఛార్జీలు వసూలు చేస్తారు.ఈ కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీ విధానం గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. అంటే ఇక నుంచి కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారు దూరంతో ఎలాంటి సంబంధం లేకుండా.. స్తంభాలు, లైన్ల పేరుతో ఎలాంటి అదనపు భారాన్ని భరించాల్సిన అవసరం ఉండదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## 16వ వార్డు ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.







వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కరిముల్లా బాబా షేక్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 04 ( గురునాథం జిల్లా బ్యూరో)

కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ కరీముల్లా బాబా నూతనంగా బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, దశాబ్దాలుగా ఇక్కడ పరిష్కారం కాని సమస్యగా ఉన్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను తొలగించడమే కాకుండా, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని తెలిపారు.ప్రస్తుతం 16వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న షేక్ కరీముల్లా బాబా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సామాన్య వ్యక్తి అని, ప్రజలకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా ఆపద సమయంలో ఆదుకునే మంచి మనసున్న నాయకుడని, అలాగే ఈ వార్డు అభివృద్ధికి పూర్తి కట్టుబాటుతో పనిచేసే వ్యక్తి కరీముల్లా అని అన్నారు. 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కరీముల్లా కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మగ్బల్, కోదాడ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయుం, వార్డు ఇంచార్జ్ కరుణాకర్, పుల్లారావు, ఇమ్రాన్ ఖాన్, సురేష్, బాబా, సోంద్ మియా, మౌలాలి, ఖాసీం, అఫ్రోజ్, నిజాం, అజ్మీర్, సలీం, నాగులు మరియు తదితరులు కార్యకర్తలు మహిళలు పెద్దలు యువకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ఆశీర్వదించండి.



హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన.

24వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సలపాటి శివకృష్ణ.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 04 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం కోదాడ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడిగా కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సలపాటి శివకృష్ణ అన్నారు. బుధవారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 24 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, అంబటి కర్ర శ్రీనివాసరావు, కందరబోయిన వీరస్వామి, కందరబోయిన వేలాద్రి, రాయపూడి వెంకటనారాయణ, మైస రమేష్, అంబటి వెంకటేష్, ఓరుగంటి పాండు, అంబటికల వెంకన్న మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కరివేపల్లి సుకన్య, బెతు సావిత్రి, పెద్ద ఎత్తున మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన 10 మంది గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల బృందం...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –

ఫిబ్రవరి 2 నుండి 4వరకు మూడు రోజుల పాటు గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్లు స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ను సందర్శించడం జరిగినది. మొదటి రోజు ఉదయం 7.00 లకు ప్రిన్సిపాల్ పి.స్వరూప వారికి సాదర స్వాగతం పలికారు. తరువాత వారు

పాఠశాల ప్రాంగణంలో లోతుగా నిమగ్నమై, అన్ని తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సంభాషించారు. వారు అంతర్దృష్టితో కూడిన సెషన్‌లను నిర్వహించారు, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసారు మరియు ఉన్నత స్థాయి కెరీర్‌ల కోసం విద్యార్థులను ప్రేరేపించారు. సాయంత్రం ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిచే అధికారిక సన్మానం జరిగింది, తరువాత మా విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ప్రోత్సాహానికి చిహ్నంగా, అధికారులు అన్ని తరగతులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రూప్ 1 ట్రైనీ ఆఫీసర్ల 2 రాత్రులు ఇక్కడే బస చేసి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను మరియు పాఠశాల కళాశాల సిబ్బందికి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.స్వరూప, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రీతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి.విజయ, పి.డి.నిర్మల,పిఈటీ పి.అనిత మరియు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డ్ లో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని రజని నరేష్ .



వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.

హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

1వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని రజనీ నరేష్ .

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, లక్ష్మీపురం. ఫిబ్రవరి 04 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ లక్ష్మీపురం 1వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని రజనీ నరేష్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డులో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ నన్ను ఆశీర్వదించండి వార్డు అభివృద్ధికి సహకరించండి అని అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయత గా పలకరిస్తూ, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మన కోదాడ మున్సిపాలిటీ ని మరియు అందులో గల ప్రతి వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించుటకు మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతరం మన నియోజకవర్గ అభివృద్ధి ని రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కొన్ని వేల కోట్ల నిధులను సమకూర్చి, సమకూరుస్తూ మన నియోజకవర్గంలో కోదాడ మున్సిపాలిటీ మన రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నిత్యం అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్న మన ప్రియతమ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో ఈ వార్డుని అభివృద్ధి పథంలో నడిపించడానికి మా వంతు కర్తవ్యంగా, మా బాధ్యతగా కృషి చేస్తామని, ఈ వార్డులో గల ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను. మరియు నా గెలుపునకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలుపెరగని పోరాటం చేస్తున్నందుకు ఒకరికి ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని రజిని నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళ సోదరి సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ...





21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారం...

మబ్బు రామరాజు..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 21 వ వార్డు అభ్యర్థి మబ్బు రామరాజు ప్రచారం కాలనీలో గల ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తప్పకుండా ఈ కాలనీ అభివృద్ధి చేపడుతామని మరో మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించి కాలనీ అభివృద్ధికి సహకరించాలి అని నా వంతుగా నేను మీ అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రతి గడప ప్రతి ఇంటికి వెళ్లి కాలనీలో గల ప్రజల తో ప్రచారంలో భాగంగా 21 వ వార్డు అభ్యర్థి మబ్బు రామరాజు కాలనీవాసులతో మాట్లాడారు. అనంతరం 21వ వార్డు మరియు 15వ వార్డుకు సంబంధించిన గుడిసెల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని త్వరలోనే ఎన్నికల తర్వాత మీ సమస్యకు పరిష్కారం చేస్తాము అని వారి ఇవ్వడానికి సంబంధించిన పెద్దలకు యువకులకు మహిళలకు హామీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్ గూడెంలో గల ఓటర్లకు తెలిపారు. అనంతరం గూడానికి సంబంధించిన పలువురు కాంగ్రెస్ పార్టీలో వార్డు అభ్యర్థుల చైర్మన్ అభ్యర్థి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో పదిహేనవ వార్డు కుడుముల చంద్రకాంత్ రెడ్డి. మబ్బు రామరాజు. పోలే ప్రవీణ్. శ్రీనివాసులు. జాన్ రామస్వామి. గూడెం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకునేవారికి బిగ్ అలర్ట్..




కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారికి తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో కొత్త కనెక్షన్ల విషయంలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ కొత్త మార్గదర్శకాలు గురువారం నుంచి అమలు కానున్నాయి. గతంలో కొత్త కనెక్షన్లకు దూరాన్ని బట్టి.. కొంత ఫీజు వసూలు చేస్తుండగా.. ఇక నుంచి ఫిక్స్‌డ్ ఛార్జీలను వసూలు చేయనున్నారు. తెలంగాణలో గురువారం (ఫిబ్రవరి 5వ తేదీ) నుంచి విద్యుత్ కొత్త కనెక్షన్ల మంజూరులో భారీగా మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. గతంలో కరెంటు స్తంభాలు, లైన్ల కోసం.. విద్యుత్ వినియోగదారుల నుంచి దూరం ఆధారంగా కొంత ఫీజును వసూలు చేసేవారు. అయితే ఇక నుంచి దూరాన్ని బట్టి కాకుండా.. ఫిక్స్‌డ్ ఛార్జీలను తీసుకోనున్నారు. మరోవైపు.. గృహ విద్యుత్ కనెక్షన్‌లకు 1 కిలో వాట్ వరకు రూ.500 తీసుకోనున్నారు. ఇక 1 నుంచి 5 ఖఔ వరకు రూ.500తో పాటు.. ఒక్కో కిలో వాట్‌కి రూ.600 చొప్పున ఫీజును వసూలు చేయనున్నారు. అంటే 5 ఎ్ష వరకు ఉంటే గరిష్ఠంగా రూ.3,500 వరకు ఛార్జీలు వసూలు చేస్తారు.ఈ కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీ విధానం గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. అంటే ఇక నుంచి కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారు దూరంతో ఎలాంటి సంబంధం లేకుండా.. స్తంభాలు, లైన్ల పేరుతో ఎలాంటి అదనపు భారాన్ని భరించాల్సిన అవసరం ఉండదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

### ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు

ఇక కొత్తగా కరెంట్ కనెక్షన్ కావాలనుకునే వారికి.. ఆఫీసుల చుట్టూ తిరిగే పని తప్పనుంది. ఇకపై సంబంధిత పత్రాలు తీసుకుని.. విద్యుత్ అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. ఏ డిస్కం పరిధిలో కరెంట్ కనెక్షన్ కావాలో ఆ డిస్కంకు చెందిన అఫీషియల్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతోపాటు.. ఆస్తి పత్రాలు సహా కావాల్సిన పత్రాలను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది. ఒకసారి కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లై చేసుకున్న తర్వాత.. ఆ అప్లికేషన్ ఏ దశలో ఉందో ఆన్‌లైన్‌లోనే ఎప్పటికప్పుడు స్టేటస్ చెక్ చేసుకునే సౌకర్యం కూడా ఉంటుంది. ఒకవేళ విద్యుత్ అధికారులు.. కొత్త కనెక్షన్ మంజూరు చేయడంలో ఏదైనా నిర్లక్ష్యం వహిస్తే.. ఆటోమేటిక్‌గానే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేలా కొత్త మార్గదర్శకాలను జారీ చేశారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, భారీ భవంతుల్లో నివసించే వారికి ఈ కొత్త మార్గదర్శకాల్లో కీలక అవకాశం కల్పించారు. ఒక్కొక్కరికీ వ్యక్తిగతంగా కనెక్షన్లు కావాలా లేక.. మొత్తం అందరికీ కలిపి సింగిల్ పాయింట్ కనెక్షన్‌ను తీసుకోవాలా అనేది కూడా వారే ఎంచుకునే సౌకర్యం కల్పించారు. దీనిపై సంబంధిత సొసైటీ సభ్యులు ఓటింగ్ ద్వారా నిర్ణయం తీసుకునేలా విద్యుత్ శాఖ అవకాశం కల్పించింది. మరోవైపు.. గ్రామీణ ప్రాంతాల్లో ఇచ్చే ప్రతి కొత్త విద్యుత్ కనెక్షన్‌కు తప్పనిసరిగా స్మార్ట్ మీటర్లను బిగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలా చేయడం వల్ల నెల నెలా రీడింగ్ తీసుకునే సమయంలో జరిగే అక్రమాలను అరికట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. 10 ఎ్ష వరకు రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి ఇక నుంచి టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ అవసరం లేకుండా నిబంధనలను మార్చారు. ఈ నిబంధనతో సోలార్ విద్యుత్ వాడేవారికి మరింత ప్రోత్సాహకరంగా మారనుంది.



# బాయ్‌కాట్‌పై గంభీర్ రియాక్షన్..!



ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో భారత్-పాక్ మ్యాచ్ బాయ్‌కాట్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ విషయంపై స్పందించకుండా నిశ్శబ్దంగా వెళ్లిపోవడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి 15న జరగనున్న ఈ మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. ఇరు జట్ల ఫామ్, గత రికార్డులు ఆసక్తికరంగా ఉన్నాయి. ఫిబ్రవరి 15న భారత్ - పాక్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో భారత్ - పాక్ మ్యాచ్ బాయ్‌కాట్ అంశం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఫిబ్రవరి 7 నుంచి టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుండగా, భారత్ - పాక్ మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబోలో జరగనుంది. ముంబైకి వెళ్లేందుకు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన గంభీర్‌ను మీడియా ప్రతినిధులు చుట్టుముట్టారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ప్రభుత్వం భారత్‌తో మ్యాచ్ ఆడకూడదని నిర్ణయించిన విషయంపై ప్రశ్నలు సంధించారు. అయితే, ఆ ప్రశ్నలను పూర్తిగా పట్టించుకోకుండా గంభీర్ నిశ్శబ్దంగా ఎయిర్‌పోర్ట్‌లోకి వెళ్లిపోయాడు. బాయ్‌కాట్ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్-ఏలో ఉన్నాయి. ఈ గ్రూప్‌లో అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా జట్లు కూడా ఉన్నాయి. ఫిబ్రవరి 7న పాకిస్తాన్ నెదర్లాండ్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుండగా, అదే రోజు భారత్ అమెరికాతో తలపడనుంది. వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టు అద్భుత ఫామ్‌లో ఉంది. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 4-1తో గెలుచుకుంది. మరోవైపు, పాకిస్తాన్ కూడా ఆస్ట్రేలియాపై వైట్‌వాష్ చేసి టోర్నీకి సిద్ధమైంది. అయితే, ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌ఉపాక్ రికార్డును పరిశీలిస్తే టీమిండియాదే పైచేయి. ఇప్పటివరకు ఈ రెండు జట్లు ఎనిమిది సార్లు తలపడగా, అందులో ఏడు మ్యాచ్‌లలో భారత్ విజయం సాధించింది. పాకిస్తాన్ కేవలం ఒక్కసారి మాత్రమే గెలిచింది. గతేడాది ఆసియా కప్‌లోనూ భారత్ పాకిస్తాన్‌ను పూర్తిగా కట్టడి చేసింది. ఫైనల్ సహా మూడు మ్యాచ్‌లలో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఆ సిరీస్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ వంటి యువ ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. ఫైనల్‌లో తిలక్ వర్మ ఆడిన 69 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఇప్పటికీ అభిమానులకు గుర్తుండిపోయింది.

**టీ20 వరల్డ్‌కప్‌కు భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్.

**పాకిస్తాన్ జట్టు**

సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజామ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖ్వాజా నఫాయ్, మొహమ్మద్ నవాజ్, మొహమ్మద్ సల్మాన్ మిర్జా, నసీమ్ షా, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, షాహీన్ అఫ్రిదీ, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తారిక్.



# కానీ ఈ ఒక్క విషయం నన్ను భయపెడుతోంది..



ఐసీసీ టీ-20 ప్రపంచకప్ 2026 వేడుకకు రంగం సిద్ధమైన తరుణంలో భారత జట్టు సన్నద్ధతపై మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ చేసిన లోతైన విశ్లేషణ ఇప్పుడు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం జట్టు బలాబలాలనే కాకుండా, మైదానంలోని వాతావరణ పరిస్థితులు, మానసిక దృఢత్వం మరియు అదృష్టం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు టీమ్ ఇండియా అభిమానుల్లో అటు ఉత్సాహాన్ని, ఇటు చర్చను రేపుతున్నాయి. భారత గడ్డపై మరియు శ్రీలంకలో జరిగే ఈ టోర్నీలో స్పిన్ విభాగం ప్రధాన పాత్ర పోషిస్తుందని, కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ వంటి అనుభవజ్ఞులు తమ మాయాజాలంతో ప్రత్యర్థులను కట్టడి చేయగలరని ధోనీ ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్ని సిరీస్‌లలో కుర్రాళ్ళు కనబరిచిన అద్భుత ప్రదర్శన చూస్తుంటే, భారత్ ఎటువంటి క్లిష్ట పరిస్థితులనైనా ఎదుర్కోగలదని అర్థమవుతోందని, ముఖ్యంగా డెత్ ఓవర్లలో బుమ్రా వంటి బౌలర్ల ఉనికి జట్టుకు కొండంత అండని ఆయన కొనియాడారు. అయితే, క్రికెట్ అనేది కేవలం నైపుణ్యంతోనే కాకుండా ఆ రోజు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా మారే ఆట అని, అందుకే డ్యూ ఫ్యాక్టర్ (తేమ ప్రభావం) టాస్ గెలిచిన జట్టుకు అనవసరమైన సానుకూలతను ఇస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఫైనల్స్ లేదా సెమీఫైనల్స్ వంటి నాకౌట్ మ్యాచ్‌లలో సాయంత్రం వేళల్లో బంతిపై పట్టు కోల్పోవడం వల్ల బౌలర్లు తీవ్ర ఇబ్బందులు పడతారని, అది ఎంతటి బలమైన జట్టునైనా ఇరకాటంలో పడేస్తుందని ధోనీ తన పాత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. పాకిస్తాన్ మ్యాచ్ బాయ్‌కాట్ ఇష్యూపై స్పందిస్తూ, రాజకీయాలు క్రీడలకు అతీతమైనవి కావచ్చని, కానీ మైదానంలో ఆటగాళ్ళు మాత్రం ఎప్పుడూ తమ వంద శాతం శ్రమను ధారపోయాలని సూచించారు. సూర్యకుమార్ యాదవ్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఫామ్‌లో ఉంటే స్కోరు బోర్డు పరుగులెత్తడం ఖాయమని, అయితే గాయాల బెడద లేకుండా ఆటగాళ్ళు తమ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం ఈ టోర్నీలో అత్యంత కీలకం కానుందని ఆయన హెచ్చరించారు. భారత జట్టులోని ప్రతి ఆటగాడు ఇప్పుడు మ్యాచ్ విన్నర్ అని, ఐపీఎల్ వంటి టోర్నీల ద్వారా వారు సంపాదించిన అనుభవం అంతర్జాతీయ వేదికపై ఒత్తిడిని జయించేందుకు తోడ్పడుతుందని ధోనీ విశ్లేషించారు. ఒకవేళ పరిస్థితులు అనుకూలించకపోయినా, పట్టుదలతో పోరాడితే విజయం భారత్ సొంతమవుతుందని, కోట్లాది మంది అభిమానుల ప్రార్థనలు మరియు మద్దతు జట్టును ముందుకు నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మొత్తం మీద ధోనీ మాటలు వింటుంటే, భారత్ కేవలం పేపర్ మీద మాత్రమే కాకుండా మైదానంలోనూ అత్యంత ప్రమాదకరమైన జట్టుగా అవతరించిందని, సరైన ప్రణాళికతో ముందుకు వెళ్తే 2007 నాటి మ్యాజిక్‌ను మళ్ళీ రిపీట్ చేయడం అసాధ్యమేమీ కాదని స్పష్టమవుతోంది. క్రీడా విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ధోనీ వంటి దిగ్గజం ఇచ్చిన ఈ భరోసా టీమ్ ఇండియా సభ్యుల్లో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని, ఈ మెగా టోర్నీలో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగడం ఖాయమని అందరూ భావిస్తున్నారు.


# కోహ్లీఉరోహిత్ విషయంలో సంచలన



2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా లేదా అనే దానిపై మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కీలక వ్యాఖ్యలు చేశాడు. వయస్సుతో సంబంధం లేకుండా ఫిట్‌నెస్, ప్రదర్శన మాత్రమే ముఖ్యమని, బాగా ఆడే సీనియర్ ఆటగాళ్లను తప్పించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశాడు. అనుభవజ్ఞులపై నమ్మకం ఉంచాలని ధోనీ సూచించాడు. రానున్న వన్డే వరల్డ్‌కప్ సమయానికి కోహ్లీకి 39, రోహిత్‌కు 40 ఏళ్లు రానున్నాయి. భారత క్రికెట్ అభిమానుల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిన ప్రశ్న ఒక్కటే.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడతారా? లేదా? ఈ అంశంపై ఇప్పటికే టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్ అజిత్ అగార్కర్ తమ అభిప్రాయాలు వెల్లడించిన నేపథ్యంలో తాజాగా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ, ఈ అంశంపై తొలుత స్పందించడానికి కొంత వెనకాడినా, హోస్ట్ పదేపదే అడగడంతో తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. "ఎందుకు ఆడకూడదు? వయస్సు నాకు ఎప్పుడూ సమస్యగా అనిపించలేదు. ఫిట్‌నెస్, ప్రదర్శన మాత్రమే ముఖ్యం. వయస్సును చూసి ఆటగాళ్లను తప్పించడం సరైంది కాదు," అని ధోనీ అన్నాడు. "22 ఏళ్ల వయస్సులో ఉండి ఫిట్‌గా లేకపోయినా అది సమస్యే. అలాగే 35, 38 ఏళ్ల వయస్సులో ఉండి బాగా ఆడితే తప్పించాల్సిన అవసరం లేదు. కోహ్లీ అయినా, రోహిత్ అయినా, ఎవరిదైనా అదే నియమం. వాళ్లు బాగా ఆడితే జట్టులో ఉండాలి" అని స్పష్టం చేశాడు. కోహ్లీ, రోహిత్ ప్రస్తుతం కెరీర్ చివరి దశలో ఉన్నప్పటికీ, ఫామ్ విషయంలో మాత్రం ఎలాంటి తగ్గుదల చూపడం లేదు. ఇటీవల వన్డేల్లో కోహ్లీ వరుసగా పరుగులు సాధిస్తుండగా, రోహిత్ కూడా నిలకడగా రాణిస్తున్నాడు. 2027 వరల్డ్ కప్ సమయానికి కోహ్లీ వయసు 39, రోహిత్ వయసు 40కి చేరుకుంటుంది. అయినప్పటికీ ధోనీ తన అనుభవంతో చెప్పేది ఒక్కటే.. వయసుకన్నా ప్రదర్శనే ముఖ్యం. "అనుభవం ఒక్క రోజులో రాదు. 16-17 ఏళ్ల వయస్సులో ఆడటం మొదలుపెట్టినవారికే అసలైన అనుభవం వస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ చాలా కఠినమైనది. 20-25 మ్యాచ్‌లు ఆడితే అనుభవం వచ్చినట్టు కాదు" అని ధోనీ తెలిపాడు. తాను కూడా 39 ఏళ్ల వయసు వరకు భారత జట్టుకు ఆడిన విషయాన్ని గుర్తు చేసిన ధోనీ, అనుభవజ్ఞులపై నమ్మకం పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. ఇక కోచ్ గంభీర్, సెలెక్టర్లు యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనే అభిప్రాయంతో ఉన్నప్పటికీ, ధోనీ వ్యాఖ్యలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఫామ్‌లో ఉన్న సీనియర్ ఆటగాళ్లను పక్కన పెట్టడం సరైంది కాదనే సంకేతాలను ఆయన స్పష్టంగా ఇచ్చారు. ఈ నేపథ్యంలో కోహ్లీ, రోహిత్ భవిష్యత్తుపై ధోనీ వ్యాఖ్యలు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ప్రదర్శన కొనసాగితే, 2027 వరల్డ్ కప్‌లో ఈ ఇద్దరూ మళ్లీ టీమిండియా జెర్సీలో కనిపించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# టెస్టు క్రికెట్‌లో సరికొత్త రూల్..

టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త రూల్ రానుంది! అక్టోబర్ 2026 నుంచి కొత్త క్రికెట్ రూల్స్ రాబోతున్నాయి. ముఖ్యంగా, రోజు చివరి ఓవర్‌లో వికెట్ పడితే ఆట ఆగదు, గతంలో డే ముగిసే సమయంలో వికెట్ పడితే అంతటితో అంపైర్లు ఆటని నిలిపేసేవారు. ఇప్పుడు ఆ ఓవర్ పూర్తయ్యే వరకు కొనసాగుతుంది. దీనివల్ల బౌలర్లకు న్యాయం జరిగి, మ్యాచ్‌ల్లో ఉత్కంఠ మరింత పెరగనుంది. ఎంసీసీ ఈ మార్పులతో ఆటను మరింత ఆసక్తికరంగా మార్చాలని చూస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో కీలకమైన మార్పు రాబోతోంది. మేరీలీబోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) అక్టోబర్ 2026 నుంచి అమల్లోకి వచ్చే కొత్త క్రికెట్ నిబంధనలను అధికారికంగా ప్రకటించింది. ఆధునిక క్రికెట్ అవసరాలకు అనుగుణంగా ఆటను మరింత సమతుల్యంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ మార్పులు తీసుకొచ్చినట్లు మేరీలీబోన్ క్రికెట్ క్లబ్ స్పష్టం చేసింది. తాజా నిబంధనల పుస్తకంలో మొత్తం 73 కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. వీటిలో ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌కు సంబంధించి ఒక పెద్ద రూల్ మార్పు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటివరకు రోజు చివరి ఓవర్‌లో వికెట్ పడితే, ఓవర్ పూర్తికాకపోయినా ఆట ముగిసిపోయేది. దీంతో బ్యాటింగ్ జట్టు ఒత్తిడి నుంచి తప్పించుకునేది. కానీ 2026 అక్టోబర్ నుంచి ఈ నిబంధన మారనుంది. కొత్త రూల్ ప్రకారం రోజు చివరి ఓవర్‌లో వికెట్ పడితే ఆ ఓవర్ పూర్తయ్యే వరకు ఆట కొనసాగించాల్సి ఉంటుంది. అంటే, కొత్త బ్యాటర్ వెంటనే మైదానంలోకి వచ్చి మిగిలిన బంతులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీంతో బౌలింగ్ జట్టుకు పూర్తి న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. ఈ మార్పుతో మ్యాచ్‌లో ఉత్కంఠ మరింత పెరుగుతుందని క్రికెట్ నిపుణులు భావిస్తున్నారు. వికెట్ పడిన వెంటనే ఆట ఆగిపోవడం వల్ల బౌలర్లకు కలిగే నిరాశ తగ్గించడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా ఎంసీసీ లాజ్ మేనేజర్ ఫ్రేజర్ స్టీవర్ట్ మాట్లాడుతూ క్రికెట్ ఎప్పటికప్పుడు మారుతూ ఉండే క్రీడ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంపైర్లు, అధికారులకు ముందుగానే కొత్త నిబంధనలపై అవగాహన కల్పించేందుకే ఈ ప్రకటన చేసినట్లు తెలిపారు. 1787 నుంచి క్రికెట్ నిబంధనలను నిర్వహిస్తున్న ఎంసీసీ, ఆట పవిత్రతను కాపాడుతూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తూనే ఉందని స్టీవర్ట్ చెప్పారు. అన్ని స్థాయిల్లోనూ క్రికెట్‌ను మరింత న్యాయంగా, ఆసక్తికరంగా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు. అక్టోబర్ 2026 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రావడంతో, ముఖ్యంగా టెస్ట్ మ్యాచ్‌ల్లో చివరి సెషన్ల ఉత్కంఠ మరింత పెరగనుంది. బ్యాటర్లు, బౌలర్లు ఇద్దరికీ ఇది కొత్త సవాలుగా మారనుంది.




# సినిమా

## ప్రమోషన్లకే రూ.100 కోట్లా...?



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' నిత్యం వార్తల్లో నిలుస్తోంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు ప్రమోషన్లకే ఏకంగా రూ.100 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే టైటిల్ రివీల్, గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్, భారీ హోర్డింగ్స్‌తో హైప్ పెంచిన జక్కన్నా సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రమోషనల్ టూర్ ప్లాన్ చేస్తున్నారట. ప్రమోషన్లకే ఇంత భారీ బడ్జెట్ అంటే రాజమౌళి ప్లానింగ్ నెక్స్ట్ లెవెల్ అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి అంటేనే భారీ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ప్రతి చిత్రానికి తన రేంజ్ మరింత పెంచుకుంటూ పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ బ్రాండ్ అనే స్థాయికి చేరుకున్నారు. ఆయన పేరు వినిపిస్తేనే సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అలాగే సూపర్ స్టార్ మహేశ్ బాబుకు ఉన్న క్రేజ్ కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ ఇద్దరి కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ' వారణాసి 'పై ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో భారీ హైప్ నెలకొంది. మహేశ్‌బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించనున్నాడు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తుండగా, దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణతో కలిసి రాజమౌళి కుమారుడు కార్తికేయ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాలో మహేశ్‌బాబు పాత్రపై ఇప్పటికే రకరకాల ప్రచారాలు వినిపిస్తున్నాయి. గతం ఉ వర్తమానం ఉ భవిష్యత్ నేపథ్యంతో సాగే కథలో ఆయన విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారని టాక్. ముఖ్యంగా మహేశ్‌బాబు రాముడి పాత్రలో కనిపించనుండటంతో అంచనాలు మరింత పెరిగిపోయాయి. ఈ రోల్ కోసం మహేశ్ ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నాడన్న వార్తలు కూడా అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇక ప్రమోషన్ల విషయంలో రాజమౌళి ఈసారి పూర్తిగా నెక్స్ట్ లెవెల్ స్ట్రాటజీకి వెళ్తున్నారని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. సాధారణంగా తన సినిమాలకు పెద్దగా ప్రమోషన్లు అవసరం లేదని భావించే జక్కన్న, 'వారణాసి' కోసం మాత్రం భారీ బడ్జెట్ కేటాయిస్తున్నారని టాక్. ప్రమోషన్లకే ఏకంగా రూ.70 నుంచి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారన్న ప్రచారం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టైటిల్ రివీల్ సందర్భంగా నిర్వహించిన 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌కే సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు అయ్యిందని అప్పట్లో ప్రచారం జరిగింది. అంతేకాదు ప్రతి కీలక ఈవెంట్‌కు ప్రియాంక చోప్రాను విదేశాల నుంచి భారత్‌కు రప్పించడం, వారణాసి నగరంలో భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం, ప్రపంచ వ్యాప్తంగా ప్రమోషనల్ టూర్స్ ప్లాన్ చేయడం వంటి అంశాలు ఈ బడ్జెట్‌లో భాగమేనని తెలుస్తోంది. ఈ ప్రచారం బయటకు రావడంతో సోషల్ మీడియాలో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. "ప్రమోషన్లకే వంద కోట్లు అంటే మామూలు విషయం కాదు", "జక్కన్న ప్లానింగ్ నెక్స్ట్ లెవెల్" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే రికార్డుల డైరెక్టర్‌గా పేరున్న రాజమౌళి 'వారణాసి'తో ఎలాంటి కొత్త రికార్డులు సృష్టిస్తారో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## ఆ సినిమా నా జీవితాన్నే మార్చేసింది..

మహేష్ బాబు హీరోగా ఎస్.ఎస్ రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న చిత్రం 'వారణాసి'. ఇందులో రుద్రగా, రాముడి పాత్రలో మహేష్ కనిపించనున్నారు. గతేడాది నవంబర్ లో రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్ విశేషంగా ఆకట్టుకుంది. ప్రమోషన్లలో భాగంగా మహేష్ బాబు తాజాగా ఓ ఆంగ్ల ఇంటర్వ్యూలో సినిమాకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలానే తన జీవితాన్ని మార్చేసిన సినిమా ఏంటనేది చెప్పారు. తనకు ఇష్టమైన ఫుడ్ గురించి, 'వారణాసి' సినిమా గురించి మాట్లాడారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో 'వారణాసి' సినిమా చేస్తున్నారు. ఇది ఆయన కెరీర్ లో 29వ చిత్రం. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోనే అత్యంత భారీ బడ్జెట్ తో, అత్యున్నత స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న సినిమా. యావత్ సినీ అభిమానులు ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ సైతం ఈ ప్రాజెక్ట్ పట్ల చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నారు. ఇప్పటివరకూ ప్రాంతీయ చిత్రాలతోనే రికార్డులు బ్రేక్ చేసిన ఆయన.. ఇప్పుడు ఏకంగా గ్లోబల్ మార్కెట్ ని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఓ ఇంటర్వ్యూలో మహేష్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'వారణాసి' సినిమాలో మహేష్ బాబు రుద్ర పాత్రలో నటిస్తుండగా.. మందాకినిగా ప్రియాంక చోప్రా, కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ లో భాగంగా గతేడాది నవంబర్ లో రాజమౌళి, మహేష్, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ కలిసి పలు హాలీవుడ్ ఛానల్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూలను ఇప్పుడు తాజాగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ బాబు తన ఫేవరేట్ ఫుడ్, తన కెరీర్ ను మలుపు తిప్పిన సినిమా ఏంటనేది వెల్లడించారు. హైదరాబాదీ చికెన్ బిర్యానీ తన ఫేవరేట్ ఫుడ్ అని మహేష్ బాబు తెలిపారు. తనకు కూడా బిర్యానీ అంటే ఇష్టమని చెప్పిన ప్రియాంక చోప్రా.. స్ట్రీట్ ఫుడ్ అయిన చాట్ కూడా బాగా ఇష్టంగా తింటానని చెప్పింది. కోస్టల్ ప్రాంతమైన కేరళలో పుట్టిపెరిగిన తనకు సీఫుడ్ అంటే ఇష్టమని పృథ్వీరాజ్ చెప్పారు. అన్నంలో చేపల కూర కలుపుకొని తినడాన్ని ఇష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా జీవితాన్ని మార్చేసిన సినిమా ఏంటని ప్రశ్నించగా.. ప్రతి సినిమా ఒక పాఠమే అని, ఒక్క సినిమాను ఎంచుకోవడం కష్టమని పృథ్వీరాజ్ అన్నారు. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న 'ది గోట్ లైఫ్ – ఆడుజీవితం' అనే సినిమా అనేక కారణాల వల్ల ఒక నటుడిగా తనను ఎంతగానో మార్చేసిందని తెలిపారు. మహేష్ బాబు మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే, ప్రతి సినిమా ఏదొక మార్పు తీసుకొస్తుంది. నన్ను మార్చిన సినిమాల్లో 'పోకిరి' ఒకటి. అది నన్ను ఒక స్టార్‌ను చేసింది, కాబట్టి సహజంగానే అది ఆ కెరీర్ ను మార్చిన సినిమా అని చెప్పాలి. 2006లో వచ్చిన ఆ సినిమా చాలా పెద్ద హిట్ అయింది. అది నా జీవితంలో ఎంత మార్పు తెచ్చిందంటే, ఆ సినిమా తర్వాత నేను గందరగోళానికి గురయ్యాను. ఏం చేయాలో నాకు తెలియలేదు. ఎందుకంటే ప్రేక్షకుల అంచనాలు చాలా ఎక్కువగా ఉండే ఒక దశలోకి వెళ్లిపోయాను. ఆ సమయంలో తర్వాత ఎలాంటి సినిమా చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి, ప్రతి సినిమా మన మైండ్ సెట్ ని, ఆలోచనా విధానాన్ని మారుస్తుంది. కానీ ఇప్పుడు 'వారణాసి' సినిమా విషయంలో, ఇంతకముందు లేని అనుభవాన్ని పొందుతున్నాను. ఇది నిజంగా పూర్తిగా భిన్నమైన అద్భుతమైన ఎక్స్ పీరియన్స్" అని అన్నారు. మహేష్ బాబు హీరోగా పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'పోకిరి'. 2006 ఏప్రిల్ 28న రిలీజైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేసింది. యాదృచ్ఛికంగా 'వారణాసి' సినిమాని కూడా అదే నెలలో విడుదల చేయనున్నారు. 2027 ఏప్రిల్ 7న గ్లోబల్ వైడ్ రిలీజ్ చేయనున్నట్లు ఇటీవలే అధికారికంగా ప్రకటించారు.



## చిరంజీవి ఎలాంటి వారో మీకేం తెలుసు..



ఇటీవల రామ్ చరణ్ఉఉపాసన దంపతులకు కవలలు పుట్టడంతో మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి గతంలో చేసిన 'వారసుడు' వ్యాఖ్యలను కొందరు సోషల్ మీడియాలో విమర్శించగా, దీనిపై మెగా కోడలు లావణ్య త్రిపాఠి ఘాటుగా స్పందించారు. ఆనందకరమైన క్షణాలను అభ్యంతరకరంగా మార్చడం తగదని ఆమె వ్యాఖ్యానించారు. చిరంజీవి కుటుంబంలోని మహిళలను, మనవరాళ్లను ఎంతో ప్రేమగా చూసుకుంటారని పేర్కొంటూ, తెలియని వ్యక్తులపై కామెంట్లు చేయకపోవడమే మంచిదని లావణ్య హితవు పలికారు. ఇటీవల మెగా కుటుంబంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. రామ్ చరణ్ ఉ ఉపాసన దంపతులకు కవలలు పుట్టడంతో సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు మెగా ఫ్యాన్స్, నెటిజన్లు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబంలో కొత్త సభ్యుల రాకతో మెగా ఇంట సంబరాలు వెల్లివిరిశాయి. ఈ సంతోషకరమైన సందర్భం మొత్తం మెగా ఫ్యామిలీకి ప్రత్యేకమైన సందర్భంగా నిలిచింది. అయితే ఇదే సమయంలో మెగా స్టార్ చిరంజీవి గతంలో చేసిన 'వారసుడు' వ్యాఖ్యలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఇంట్లో ఎక్కువగా ఆడపిల్లలే ఉన్నారని, ఒక్క వారసుడిని ఇవ్వమని చరణ్‌ని అడుగుతున్నానంటూ సరదాగా వ్యాఖ్యానించిన చిరంజీవి మాటలను కొందరు సోషల్ మీడియాలో తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇప్పుడు చరణ్–ఉపాసన దంపతులకి పుట్టిన కవలల్లో అబ్బాయి ఉండటంతో పాత వ్యాఖ్యలను మళ్లీ తెరపైకి తెచ్చి విమర్శలు గుప్పిస్తున్నారు. చిరంజీవిని లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్‌కు దిగగా, ఈ క్రమంలో ఓ సినీ జర్నలిస్ట్ చేసిన ట్వీట్ తీవ్ర చర్చకు దారి తీసింది. మగ బిడ్డ పుట్టినప్పుడు చూపించే ఆనందం, ఆడపిల్ల పుట్టినప్పుడు కనిపించలేదని వ్యాఖ్యానిస్తూ ఆయన చేసిన పోస్టు పెద్ద దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలపై మెగా ఫ్యామిలీ కోడలు లావణ్య త్రిపాఠి ఘాటుగా స్పందిస్తూ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. "ఇలాంటి పోస్టులు అభ్యంతరకరంగా ఉండటమే కాకుండా, ఒక సంతోషకరమైన క్షణాన్ని అసహ్యకరంగా మార్చే ప్రయత్నంలా ఉన్నాయి" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరంజీవి గారు తన కుటుంబంలోని మహిళలను, ముఖ్యంగా మనవరాళ్లను ఎంత ప్రేమగా, గౌరవంగా చూసుకుంటారో బయటవారికి తెలియదని లావణ్య స్పష్టం చేశారు. ఆయన చేసే పనుల్లో కనీసం ఒక శాతం కూడా చేయలేని వారు ఆయన వ్యక్తిత్వంపై వ్యాఖ్యలు చేయడం సరికాదని, నిజంగా తెలియని వ్యక్తుల గురించి మాట్లాడకపోవడమే మంచిదని ఆమె హితవు పలికారు. లావణ్య కౌంటర్‌కు మెగా అభిమానులు మద్దతు తెలుపుతూ, ఆమె ధైర్యాన్ని ప్రశంసిస్తున్నారు. లావణ్య త్రిపాఠి నేపథ్యం గురించి చెప్పుకుంటే అయోధ్యలో పుట్టి డెహ్రాడూన్‌లో పెరిగిన ఆమెకు చిన్ననాటి నుంచే గ్లామర్ ఇండస్ట్రీపై ఆసక్తి ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల సూచన మేరకు చదువుపై దృష్టి పెట్టి, ఆ తర్వాత మోడలింగ్, టీవీ కార్యక్రమాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించారు. 2012లో 'అందాల రాక్షసి' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. మెగా హీరో వరుణ్ తేజ్‌తో ప్రేమలో పడిన లావణ్య త్రిపాఠి 2024లో అతడిని పెళ్లాడింది. ఈ జంటకు 2025లో కుమారుడు జన్మించగా అతడికి 'వాయువ్ తేజ్' అని నామకరణం చేశారు. ప్రస్తుతం కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తూనే సినిమాల్లో రీఎంట్రీపై ఫోకస్ పెట్టిందామె.

## ఎమ్మెల్సీ పదవి ఆఫర్...



బండ్ల గణేష్ తన ముక్కుసూటి మాటలు, వైరల్ స్పీచ్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ని భక్తుడిగా ఆరాధించే ఆయన తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సంచలన విషయాన్ని బయటపెట్టారు. పవన్ కళ్యాణ్‌ను ప్రతిరోజూ విమర్శిస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ఓ పార్టీ నుంచి ఆఫర్ వచ్చిందని, కానీ దాన్ని తాను కచ్చితంగా తిరస్కరించానని తెలిపారు. "నా బూడిద కూడా పవన్‌ను తిట్టదు" అంటూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. టాలీవుడ్‌లో బండ్ల గణేష్ అంటే ముందుగా గుర్తొచ్చేది ఆయన ముక్కుసూటితనం. జూనియర్ ఆర్టిస్టుగా కెరీర్ మొదలుపెట్టి నిర్మాతగా, వ్యాపారవేత్తగా ఆయన ఎదిగిన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకమనే చెప్పాలి. ఏ విషయం అయినా ముఖం మీదే చెప్పే స్వభావం, వెనుకా ముందు ఆలోచించకుండా మాట్లాడే స్టైల్‌తో ఆయన ప్రసంగాలు తరచూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఇటీవలి కాలంలో నిర్మాత అల్లు అరవింద్‌పై చేసిన వ్యాఖ్యలు కూడా పెద్ద చర్చకు దారి తీశాయి. తనకు అనిపించినదే చెప్పడం, నచ్చకపోతే నచ్చలేదని స్పష్టంగా చెప్పడం బండ్ల గణేష్ ప్రత్యేకత. అయితే ఈ ముక్కుసూటితనానికి మరో కోణం కూడా ఉంది. అదే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌పై ఆయనకు ఉన్న అచంచలమైన భక్తిభావం. పవన్ కళ్యాణ్‌ను బండ్ల గణేష్ కేవలం నటుడిగా కాకుండా, ఒక దేవుడిలా చూస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. "ఈశ్వరా పవనేశ్వరా" అంటూ ఆయన చేసే వ్యాఖ్యలు మెగా అభిమానులల్ని ఎమోషన్‌కి గురిచేస్తుంటాయి. ఎవరు ఎంత ప్రలోభ పెట్టినా, పవన్‌పై మాత్రం తన అభిప్రాయం ఎప్పుడూ మారదని ఆయన ఎన్నో సందర్భాల్లో నిరూపించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆయన ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ వీడియో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వీడియోలో బండ్ల గణేష్ తన జీవితంలో ఎదురైన ఒక అనుభవాన్ని వెల్లడించారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి తనకు ఫోన్ చేసి పిలిచాడని, అక్కడికి వెళ్లిన తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పారని వివరించారు. అయితే దానికి ఒక షరతు పెట్టారని చెప్పారు. ప్రతిరోజూ ప్రెస్ మీట్ పెట్టి పవన్ కళ్యాణ్‌ను విమర్శించాలనేదే ఆ షరతు అని బండ్ల గణేష్ వెల్లడించారు. అందుకు తాను స్పందిస్తూ... "నా శరీరం బూడిద అయిపోయినా, ఆ బూడిద కూడా పవన్ కళ్యాణ్‌ను తిట్టదు" అంటూ ఆ ఆఫర్‌ను తిరస్కరించి బయటకు వచ్చేశానని చెప్పారు. ఈ వీడియో చూసిన మెగా అభిమానులు ఆయనపై మరింత అభిమానాన్ని చూపిస్తున్నారు. అయితే ఆ ఆఫర్ ఇచ్చింది ఏ పార్టీ నాయకుడు అన్నది మాత్రం బండ్ల గణేష్ వెల్లడించలేదు. పవన్ కళ్యాణ్‌ని దేవుడిగా భావించే బండ్ల గణేష్ ఆయనతో గబ్బర్‌సింగ్ లాంటి బ్లాక్‌బస్టర్ మూవీ తీశారు. ఏ సందర్భం వచ్చినా ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకునేందుకు వెనుకాడరు. ప్రస్తుతం బండ్ల గణేష్ మరో కారణంతో వార్తల్లో నిలుస్తున్నారు. వైసీపీ హయాంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసి జైలుకి పంపినప్పుడు ఆయన క్షేమంగా బయటకు రావాలని తిరుమల శ్రీవారికి మొక్కుకున్న బండ్ల గణేష్, రెండు వారాల క్రితం ఆ మొక్కును తీర్చుకునేందుకు షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు పాదయాత్ర చేపట్టారు. ఇప్పటికే 16 రోజులుగా ఈ సంకల్ప యాత్రను కొనసాగిస్తూ, భక్తిశ్రద్ధలతో ముందుకు సాగుతున్నారు. రాజకీయాలు, సినిమాలు ఎంత మారినా తన నమ్మకాలు, భక్తి మాత్రం ఎప్పటికీ మారవని మరోసారి బండ్ల గణేష్ నిరూపిస్తున్నారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com